RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# చేర్యాల మండలంలో దారుణ ఘటన


## అవమానం భరించలేక విద్యార్థి ఆత్మహత్య

**చేర్యాల, అక్టోబర్ 26 (ప్రభాత సూర్యుడు):** నలుగురిలో అవమానం భరించలేక ఓ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనచేర్యాల మండలంలో కలకలం రేపింది. కాపీ కొట్టావంటూ ప్రిన్సిపల్ కొట్టడంతో బాధపడుతున్న ఆ విద్యార్థిని...తండ్రికూడా అవమానించాడు. దీంతో ట్టుకోలేక ఉరేసుకున్నాడు. ప్రిన్సిప్రాల్ కొట్టాడని తండ్రికి చెప్పగా.. అతను వచ్చి తోటి విద్యార్థుల ముందు తనను కొట్టాడని భరించలేని ఆ విద్యార్థి తీవ్ర మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని శభాష్ గూడెం గ్రామానికి చెందిన 13 ఏళ్ల విద్యార్థి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఓ పరీక్షలో కాపీ కొడుతున్న విద్యార్థిని గమనించిన ప్రిన్సిపాల్ అతన్ని కొట్టడంతోపాటు తండ్రికి ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ విద్యార్థి తండ్రి పాఠశాలకు వచ్చి తోటి విద్యార్థుల ఎదుట కొడుకును కొట్టాడు. ప్రిన్సిపల్‌తోపాటు తండ్రి కూడా చేయిచేసుకోవడాన్ని జీర్ణించుకోలేని ఆ విద్యార్థి.. శనివారం ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావి వద్ద ఉన్న చెట్టువద్దకు వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కొమురవెల్లి ఎస్సై రాజు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.

# ప్రైవేట్ కాలేజీల కంటే ప్రభుత్వ కళాశాలలే మెరుగు

## ప్రిన్సిపల్ - వడ్లూరి శ్రీనివాస్

**హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రభాత సూర్యుడు):** ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కాలేజీలే మెరుగని, విద్యార్థుల క్షేత్ర పర్యటనలో తమ కళాశాల విద్యార్థులతోపాటు లెక్చరర్లు సైతం తెలుసుకున్నారని పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వడ్లూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం పటాన్ చెరువు ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని 60 మంది కామర్స్ విద్యార్థులు మరియు వాణిజ్య శాఖ సిబ్బందితో "కరికులంలో" భాగంగా పటాన్ చెరువు బండ్లగూడలోని శ్రీ టెక్నాలజీస్ ఇండస్ట్రీ ని సందర్శించిన సందర్భంగా ప్రిన్సిపల్ అడ్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ్రమల యాజమాన్యాల విధానాలు, లక్ష్యాలు, పరిశ్రమల ఉత్పత్తి చేస్తున్న పరికరాల విషయాలు, కంపెనీ యాజమాన్య ఆర్థిక లావాదేవీలు, ఉత్పత్తుల మార్కెటింగ్ విషయాలు, ఉత్పత్తులను పరిశ్రమల యాజమాన్యాల ఎత్తులు, వ్యూహాలు తదితర అంశాలను తెలుసుకోవడానికి తమ విద్యార్థులకు కరికులం పర్యటన వారి భవిష్యత్తు కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా ఆయా పరిశ్రమల యాజమాన్యాలు సమాజానికి అందిస్తున్న సేవల గురించి తమ బోధకులు విద్యార్థులకు అర్థమయ్యేటట్లు వివరించారని అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం, విద్యార్థులు కలిసి ఇష్టగోష్టిలో పాల్గొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ కేకే రావు తో విద్యార్థులకు తెలవని అన్ని విషయాలు తెలుసుకొని పరిశ్రమకు సంబంధించి రిపోర్టును తయారు చేయడానికి విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు వచ్చారని అన్నారు. ఈ కరికులం వల్ల చాలా అంశాలు విద్యార్థులకు అర్థమయ్యేటట్టు పరిశ్రమ యాజమాన్యం చెప్పడం ఆహ్వానించాల్సిన విషయమని అన్నారు. ప్రాజెక్టును తయారు చేయడానికి కావలసిన చాలా విషయాలు తెలుసుకున్నారని అన్నారు. ఈ క్షేత్ర పర్యటనలో కళాశాల ప్రిన్సిపల్ మార్గ నిర్దేశం చేయగా, అనుభవం ఉన్న లెక్చరర్లు డాక్టర్ ఎన్ యోగి బాబు, డాక్టర్ బేబీ రమణ, డాక్టర్ మంజుశ్రీ, పూనమ్ కుమారి కామర్స్ డిపార్ట్మెంట్ చెందిన డాక్టర్, సురేష్ కుమార్, కామర్స్ అధ్యాపకులు శ్రీమతి ఎస్ స్వప్న, ఉమాదే, ఏ రాజు, ఈ నందిని, పి ఒగ్గు నాయకులు, షరీఫ్ మియా, బాబు అందరూ కలిసి ఈ కరి కులమును జయప్రదం చేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ గా అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




పరిశ్రమ కరికులంలో పాల్గొన్న పటాన్ చెరువు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ డిపార్ట్మెంట్ విద్యార్థిని, విద్యార్థులు ప్రభుత్వ కళాశాల

# రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో అంతా గోల్మాల్

## ఎంసీసీ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 26 (ప్రభాత సూర్యుడు):** రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో, జిల్లా స్థాయిలలో జరుగుతున్న గోల్మాల్ తో క్రికెట్ క్రీడాకారుల ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తీరని అన్యాయం జరుగుతుందని పటాన్ చెరువు మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అతి తొందరలో రాష్ట్ర స్థాయి క్రికెట్ క్రీడాకారుల ఎంపిక నేపద్యంలో పటాన్ చెరువు క్రికెట్ క్లబ్ లో అత్యవసర సమావేశం ఏర్పాట చేసి, క్రికెట్ క్రీడాకారుల జిల్లా స్థాయి ఎంపికలో తీవ్ర గోల్మాల్ జరుగుతుందని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ క్రీడాకారుల రాష్ట్రస్థాయి ఎంపికలో ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రాజేందర్ రెడ్డి ఎంపికల గోల్మాల్ వల్ల ప్రతిభ ఉన్న ఎంతోమంది యువ క్రికెట్ క్రీడాకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. 25 సంవత్సరాల నుంచి ఏకచక్రాధిపతంగ ఏలుతున్న కార్యదర్శి రాజేందర్ రెడ్డి తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నుండి వస్తున్న నిధులను కాజేస్తూ, తన అనువాయువుల రాజకీయ నాయకులకు ప్రసాదముల పంచి పెడుతూ, ఉమ్మడి మెదక్ జిల్లాస్థాయిలో క్రికెట్ క్రీడాకారుల ఎన్నికలో తన వర్గం వారిని ఏకపక్షంగా ఎంపిక చేసి ఎంతోమంది ప్రతిభ ఉన్న క్రికెట్ యువ క్రీడాకారులకు అన్యాయం చేస్తున్నాడని అన్నారు. ఈ విషయంపై గతంలో ఎన్నోసార్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్రావుకు మొర పెట్టుకున్నప్పటికీ కారణాలు ఏమో తెలియదు గాని, యువ క్రికెట్ క్రీడాకారుల ఎంపికల విషయంలో సరి అయిన న్యాయం జరగలేదని అన్నారు. అతి తొందరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపికలో పారదర్శకత చూపి ప్రతిభ ఉన్న క్రికెట్ క్రీడాకారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులతో కలిసి క్రికెట్ క్రీడాకారుల ఎంపిక విషయంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు న్యాయం చేయాల్సిందిగా కోరమని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి స్పందించి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్రావుకు ఫోన్ చేసి ఖచ్చితంగా క్రికెట్ క్రీడాకారుల ఎంపికలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ఎంపిక చేయాల్సిందిగా కోలినట్లు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా నియోజకవర్గల వారిగా ఉమ్మడి మెదక్ జిల్లా యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అన్ని నియోజకవర్గాల క్రికెట్ క్రీడాకారుల ఎంపిక విషయంలో న్యాయం చేయాలని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి రాతపూర్వక వినతి పత్రం ఇచ్చిన మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో స్థానిక సీనియర్ క్రికెట్ కారుడు, క్రికెట్ అభిమాని ఏం నర్సింగరావు, మాజీ మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లయ్య, తదితరులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినబత్రం ఇచ్చారు



పటాన్ చెరువు మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు పట్లోళ్ల హనుమంతు రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న చిత్రం

# 30 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



**అబ్దుల్లాపూర్‌మెట్-ప్రభాత సూర్యుడు** శరవేగంగా మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి 6వ వార్డులో 30 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన స్థానిక కౌన్సిలర్ పసుల రాజేందర్, చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి లతో కలిసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను త్వరితగతన అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు దండెం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, యంజాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# వెంసుర్ మండలంలో రిపోర్టర్‌లతో దురుసు ప్రవర్తన

**వెంసుర్ -ప్రభాత సూర్యుడు** ఖమ్మం జిల్లా వేంసూరు తహసిల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్ పై తహసిల్దార్ రాజు దురుసుగా ప్రవర్తిస్తూ, తన క్యాబిన్ నుండి వెళ్లగొట్టి, అరెస్టు చేయిస్తా అని బెదిరించిన ఘటనపై రిపోర్టర్స్ తహశీల్దార్ కార్యాలయం ముందు బయతాయించి నిరసనకు దిగారు. వేంసూరు మండలం, ఎర్రగుంటపాడు రెవెన్యూ పరిధిలో ఉన్న గుట్టను గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు అనుమతులకు మించి మట్టి తోలకాలు జరుపుతున్న క్రమంలో మట్టి తోలకాల వివరాలు తెలుసుకునేందుకు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళిన రిపోర్టర్స్ ను తన అటెండర్ తో లోపలికి పిలిపించిన, ఎమ్మార్వో రాజు బెదిరించే ప్రయత్నం చేశారు. అక్రమంగా జరుగుతున్న మైనింగ్ ను అడ్డుకోవాల్సిన ఎమ్మార్వో%ૹ% సంబంధం లేకుండా ఒక్కసారిగా రిపోర్టర్స్ పై కేకలు వేస్తూ, వారి అక్రిడేషన్లు లాక్కొని, ఫోన్లను లాక్కునే ప్రయత్నం చేస్తూ, పోలీసులు పిలిపించండి అరెస్టు చేయించుదామంటూ కింది సిబ్బందికి ఆర్డర్స్ వేశారు. ఎమ్మార్వో రాజు ప్రవర్తనను నిరసి స్తూ రిపోర్టర్స్ ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసనకు దిగారు. అనంతరం వేంసూరు పోలీస్ స్టేషన్లో తహసిల్దార్ రాజు పై ఫిర్యాదు చేశారు.





# బాబోయ్ కోతులు

## దిన దిన గండంగా మారుతున్న పేరువంచ

**కల్లూరు -ప్రభాత సూర్యుడు** మండల పరిధిలో పేరువంచ మేజర్ గ్రామ పంచాయితీ ఈ పంచాయితీ లో కోతులు బెండద ఎక్కవ రోజు రోజు కు ప్రమాదం గండం పెరిగి పోతుంది. ఈ కోతులు సంఖ్య అధికం అవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు కి గురి అవుతున్నారు రోజుకి కనీసం ఒకరికిని ఆయనా కరుస్తున్నాయి అని గ్రామస్తులు భయందోళనకు గురి అవుతున్నారు. మహిళలు పిల్లలు బజారులోకి వెళ్ళాలి అంటేనే వణికి పోతున్నారు కోతులు ఎటునుండి దాడి చేస్తాయి అనే భయం తో షాప్ ల వద్ద నుండి సరుకులు,కూరగాయలు కానీ సంచులతో కోతులు చూసయా అంతే సుమారుగా వంద కోతులు దాడి చేసినట్టే కోతి కరిచినట్టే అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు అలాగే పంట పొలాల లో కూడా తీవ్ర నష్టం చేస్తున్నాయి అని రైతులు ఆవేదన చెందుతున్నారు ప్రభుత్వం వారు స్పందించి వాటిని అటవీ శాఖ వారి సహాయం తో కోతులను అదువులకు మళ్ళించే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.





